
2 లో..

డా,, బిఎస్ రావు మెమోరియల్ జోనల్ స్పోర్ట్స్ మీట్


జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
## సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
గురువారం 19 ఫిబ్రవరి 2026 పేజీలు : 14


# కుమ్మరులు ఐక్యత భావంతో ముందుకు సాగాలి

నల్గొండ నియోజకవర్గ బహిరంగ సభను విజయవంతం చేయాలి

నల్గొండ నియోజక వర్గం కరపత్రం ఆవిష్కరణ

తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర కోశాధికారి ఆమంచి రాజలింగము, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం



2 లో..

## "ఫార్మర్స్ రిజిస్ట్రేషన్"
# చేయించుకునేలా అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్గొండ ఫిబ్రవరి 18(ప్రజా జ్యోతి ప్రతినిధి) : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాల లబ్ధిని పొందేందుకు జిల్లాలో ఉన్న రైతుల ందరూ తప్పనిసరిగా "ఫార్మర్స్ రిజిస్ట్రేషన్" చేయించుకునేలా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వ్యవసాయ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ...మిగతా 2లో



## యాద్గార్ పల్లి లో గ్రూప్ వన్ ట్రైనీల క్షేత్రస్థాయి పరిశీలన

సన్మానించిన సర్పంచ్

మిర్యాలగూడ, ఫిబ్రవరి



18,(ప్రజాజ్యోతి) :

మిర్యాలగూడ మండలం యాద్గార్ పల్లి లో ఈ మధ్యకాలంలో గ్రూపు – 1 లో సెలెక్ట్ కాబడిన ట్రైనీ డిఎస్పీ లు ఆశా మనీష్, బొప్పిడి లలిత లహరి, చింతా రాహుల్,పాపినేని అఖిల్,కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ రెడ్డిబోయిన మేరీ గోల్డ్, మున్సిపల్ కమిషనర్ ఎస్. రాఘవేందర్ రెడ్డి లు ఫీల్డ్ విజిట్ లో భాగంగా యాద్గార్ పల్లి గ్రామాన్ని గత రెండు రోజులుగా సందర్శించడం జరిగింది. గ్రామంలో ప్రతి డిపార్ట్మెంట్ వారిగా పేదవారికి అందవలసిన వివిధ సంక్షేమ పథకాల గురించి వివరాలు తెలుసుకున్నారు. వారిని బుధవారం గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా సన్మానించారు.

## విద్యార్థినులు సెల్ ఫోన్లకు
# దూరంగా ఉండి పుస్తకాలపై దృష్టి పెట్టాలి



నల్గొండ ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి ప్రతినిధి): విద్యార్థులను డాక్టర్లు, ఇంజనీర్లు, ఐఏఎస్‌లు గా తీర్చిదిద్దాలని రాష్ట్ర రోడ్డు భవనాల ఒ సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధ్యాపకులకు సూచించారు. అవసరమైతే ప్రతిరోజూ అదనంగా రెండు గంటలు ఎక్స్ట్రా క్లాసులు తీసుకుని విద్యార్థులను ఉన్నత స్థానాలకు తీసుకెళ్లండని అన్నారు. బుధవారం నల్లగొండ కేంద్రంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల వార్షికోత్సవ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని లక్ష్యసాధనకు ఆలోచించాలన్నారు. ఇంటర్మీడియట్ జీవితంలో టర్నింగ్ పాయింటని, ఈ దశలోనే భవిష్యత్ ...మిగతా 2లో

విద్యార్థిని విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు, గురువులకు, స్వంత ఊరికి మంచి పేరు తీసుకురావాలి

విద్యార్థులను డాక్టర్లు, ఇంజనీర్లు, ఐఏఎస్‌లుగా తీర్చిదిద్దాలి

రాష్ట్ర రోడ్డు భవనాల సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

# డా,, బిఎస్ రావు మెమోరియల్ జోనల్ స్పోర్ట్స్ మీట్

## విద్యార్థులు విద్యతోపాటు క్రీడలలో రాణించాలి

## ఈజీఎమ్ మురళీకృష్ణ



**కోదాడ టౌన్,ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి):**

శ్రీ చైతన్య రెసిడెన్షియల్ పాఠశాలలో డా,, బిఎస్ రావు మెమోరియల్ జోనల్ స్పోర్ట్స్ మీట్ ను బుధవారం ఏర్పాటు చేసినారు. ఈ స్పోర్ట్స్ కు విజయవాడ జోనల్ జోన్ విద్యార్థులు, నందిగామ జగ్గయ్యపేట, పెనుగంచిప్రోలు, కోదాడ విద్యార్థులు స్పోర్ట్స్ మీట్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా శ్రీ చైతన్య ఈజిఎం మురళీకృష్ణ, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జిలాని, అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ రామ్ చరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలనే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం ఇటువంటి ఆటలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఆర్ఐ వెంకటేశ్వర్లు, విజయవాడ ఆర్ఐ వినోద్, ప్రిన్సిపాల్ గోపాలస్వామి, వీరారెడ్డి, ప్రవీణ్, శేష్ బాబు, హనుమంతరావు, జోనల్ కోఆర్డినేటర్ వెంకట్, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినులు సెల్ ఫోన్లకు దూరంగా ఉండి పుస్తకాలపై దృష్టి పెట్టాలి

## విద్యార్థిని విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు, గురువులకు, స్వంత ఊరికి మంచి పేరు తీసుకురావాలి

## విద్యార్థులను డాక్టర్లు, ఇంజనీర్లు, ఐఏఎస్‌లు గా తీర్చిదిద్దాలి

## రాష్ట్ర రోడ్డు భవనాల సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)





నిర్ణయమవుతుందని చెప్పారు.విద్యార్థినులు సెల్ ఫోన్లకు దూరంగా ఉండి పుస్తకాలపై దృష్టి పెట్టాలని సూచించారు. లక్ష్యాన్ని స్పష్టంగా నిర్ణయించుకుని కష్టపడి చదివితే తప్పకుండా విజయం సాధించగలరన్నారు. భవిష్యత్ లో ఏ ఐ (కృత్రిమ మేధస్సు) రంగంలో కూడా అవకాశాలు విస్తృతంగా ఉంటాయని, ఆ దిశగా ఆలోచించాలని చెప్పారు. బాగా చదివి తల్లిదండ్రులకు, గురువులకు, స్వంత ఊరికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఎంత మంది విద్యార్థినులు డాక్టర్లు కావాలని లక్ష్యంగా పెట్టుకుంటారో, అంతమందిని చదివించేందుకు తాను సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఐ ఎ ఎస్, డాక్టర్, ఇంజనీర్ కావాలనే లక్ష్యాల కోసం నాపూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. విద్యార్థినులందరికీ ఎంసెట్ కోచింగ్ మెటీరియల్ సదుపాయం ఇస్తామని తెలిపారు. ప్రతిరోజు రెండు గంటలు అదనపు తరగతులు నిర్వహించాలని అధ్యాపకులను ఆదేశించారు. విద్యార్థులు ప్రతిరోజు 10 గంటలుకష్టపడి చదువుకోవాలని విద్యార్థులు లక్ష్యసాధన కోసం క్రమశిక్షణతో చదవాలి......కళాశాలకు నూతన భవనాలు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. ఆదివారం లోపు పాత బిల్డింగ్ ను కూల్చి నూతన బిల్డింగులకు కట్టడానికి ప్లాన్ చేయండని కమిషనర్ కు చెప్పారు. తిప్పర్తి, కనగల్లు మండలంలో ఇప్పటికే జూనియర్ కళాశాల ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ లు మాట్లాడారు. ఆర్డీవో వై అశోక్ రెడ్డి, డిప్యూటీ మేయర్ అశ్రఫ్ అమిర్ అలీ. కళాశాల ప్రిన్సిపల్ ఎం పద్మ తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరూ "ఫార్మర్స్ రిజిస్ట్రేషన్" చేయించుకునేలా అవగాహన కల్పించాలి

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

(మొదటి పేజీ తరువాయి)

ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 5, 54, 347 మంది పట్టాదారు పాసుపుస్తకాలు కలిగిన రైతులు ఉన్నారని, ఇప్పటివరకు 2 లక్షల 41 వేల 39 మంది రైతులు మాత్రమే ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని, తక్కిన రైతులందరూ ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇందుకుగాను రైతులకు అవగాహన కల్పించాలని, మీ-సేవ లేదా వ్యవసాయ విస్తరణ అధికారుల దగ్గర లాగిన్ చేసుకోవాలని చెప్పారు. దీనివలన కేంద్ర ప్రభుత్వ పథకాలతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాల కింద రైతులు లబ్ది పొందేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. రానున్న కాలంలో వ్యవసాయ రంగం మొత్తం డిజిటలైజేషన్ చేయనున్న దృష్ట్యా ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అవుతుందని, దీనిని దృష్టిలో ఉంచుకొని క్షేత్ర స్థాయిలో రైతులకు అవగాహన కల్పించి అందరూ ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ అయ్యేలా చూడాలని ఆదేశించారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, మండల వ్యవసాయ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.



# కుమ్మరులు ఐక్యత భావంతో ముందుకు సాగాలి

## నల్గొండ నియోజకవర్గ బహిరంగ సభను విజయవంతం చేయాలి

## నల్గొండ నియోజక వర్గం కరపత్రం ఆవిష్కరణ

## తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర కోశాధికారి ఆమంచి రాజలింగము, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం

నల్గొండ ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం (టి ఆర్ కె ఎస్ )నల్లగొండ జిల్లా నల్లగొండ నియోజకవర్గం కరపత్ర ఆవిష్కరణ తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర కోశాధికారి ఆమంచి రాజలింగము, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం చేతుల మీదుగా విడుదల చేశారు. బుధవారం నల్లగొండ నియోజక వర్గం సర్వసభ్య సమావేశం కరపత్రం ఆవిష్కరణ నల్లగొండ పట్టణ కేంద్రంలోని రాజలింగము ఫైనాన్స్ లో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం కుమ్మర్ల ఐక్యతకు వారిలో చైతన్యం నింపేందుకు ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. నల్లగొండ జిల్లాలో 6 నియోజకవర్గాలు 33 మండలాలు కలవు..... నల్లగొండ నియోజక వర్గంలోని 4 మండలాల కమిటీలు, గ్రామ కమిటీలు మరియు నల్లగొండ టౌన్ కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. మార్చ్ 15 న జరిగే నల్లగొండ నియోజక వర్గం సర్వసభ్య సమావేశంను విజయవంతం చేయాలని ప్రతి ఒక్క కుమ్మర్లు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం నల్లగొండ జిల్లా కన్వీనర్ రాధారపు భిక్షపతి, కో కన్వీనర్ గంగాధరి వెంకటేశ్వర్లు, నల్లగొండ నియోజకవర్గం ఇంచార్జ్ నిమ్మనగోటి శ్యాం ప్రసాద్, నాగార్జునసాగర్ నియోజకవర్గం ఇంచార్జ్ ఎలిజాల వెంకన్న, జిల్లా కమిటీ సభ్యులు బొడ్డుపల్లి రమేష్, చిట్టిమల్ల దశరథ, నిదానం పల్లి వెంకటస్వామి, కంచర్ల రాము, బత్తుల కృష్ణయ్య, తాడూరి చంద్రం, కంభంపాటి సతీష్, చిట్టిమల్ల ఆంజనేయులు, ఆమంచి వెంకటేశ్వర్లు, ఆమంచి శ్రీనివాస్, ఉద్యోగ విభాగం జిల్లా కన్వీనర్ చేతరాజు పల్లి రాము, కట్టంగూరు మండల కన్వీనర్ నిమ్మనగోటి సత్తయ్య, నిడమనూరు మండల కన్వీనర్ కంభంపాటి కోటేష్ , డాక్టర్ సంతోష్, చిట్టిమల్ల జానయ్య, తిరుమల రాములు, జానయ్య, ఆమంచి మధు, ఆమంచి రవి, కంభంపాటి నాగరాజు, నిమ్మనగోటి వెంకన్న, నిమ్మనగోటి యాదగిరి, కంభంపాటి రాము పాల్గొన్నారు.





# కోదాడ్‌లో విజ్మోని 325వ బ్రాంచ్ ప్రారంభం

తెలంగాణలో విస్తరణకు మరొక అడుగు




కోదాడ టౌన్,ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి):

వైవిధ్యభరిత ఆర్థిక సేవల సంస్థ విజ్మోని (గతంలో యూనిమోని) కోదాడ్‌లో రంగా థియేటర్ సమీపంలో ని చంద్ర మౌళి కాంప్లెక్స్‌లో 325వ బ్రాంచ్ బ్రాంచ్‌ను ఏర్పాటు చేశారు.ఈ బ్రాంచ్ ను బుధవారం ఆంధ్ర-- తెలంగాణ వైస్ ప్రెసిడెంట్ & జోనల్ హెడ్ టి. శ్రీనివాస రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణలో 32వ శాఖ కావడం విశేషం అన్నారు. కోదాడ అభివృద్ధికి రైతులు, చిన్న వ్యాపారులు కీలకమని, వారికి సులభమైన రుణ సదుపాయాలు, డిజిటల్ బ్యాంకింగ్ సేవలు అందించడమే లక్ష్యమని శ్రీనివాస రెడ్డి తెలిపారు.బంగారు రుణాలు, విదేశీ మారకం, విదేశాలకు డబ్బు పంపిణీ, మల్టీ కరెన్సీ ట్రావెల్ కార్డులు, డిజిటల్ చెల్లింపులు, బీమా తదితర సేవలను అందిస్తోంది. దేశవ్యాప్తంగా 300కు పైగా శాఖలతో సంస్థ వినియోగదారులకు విశ్వసనీయ ఆర్థిక పరిష్కారాలు కోసం కృషి చేస్తుందన్నారు.సంస్థ సి ఎస్ ఆర్ కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వ పాఠశాల ఎంపీపీ ఎస్ జి. ఆజాద్ నగర్‌కు ఆర్వో వాటర్ ప్యూరిఫైయర్, విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విజయవాడ రీజినల్ హెడ్ కె. వెంకట సుబ్బయ్య, బ్రాంచ్ హెడ్ వీరేందర్ జాటోత్, సిబ్బంది, విశిష్ట అతిథులు మరియు వినియోగదారులు పాల్గొన్నారు.

# మంత్రికి ఘనస్వాగతం పలికిన కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ

కోదాడ టౌన్,ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి):

రాష్ట్ర మంత్రివర్యుల హుజూర్ నగర్ పర్యటనలో భాగంగా బుధవారం స్థానిక హెలిప్యాడ్ వద్ద కోదాడ మున్సిపల్ నూతన పాలకవర్గం మంత్రికి ఘనస్వాగతం పలికింది. నూతనంగా ఎన్నికై కోదాడ మున్సిపాలిటీ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రీమతి ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు మరియు వైస్ చైర్‌పర్సన్ శ్రీమతి దేవరం మల్లేశ్వరి హెలిప్యాడ్ వద్ద మంత్రికి పూల బొకేలు అందజేసి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ మాట్లాడుతూ.. తన ఎన్నికకు పూర్తిస్థాయిలో సహకారం అందించి, తనపై నమ్మకం ఉంచిన గౌరవ మంత్రివర్యులకు మరియు కోదాడ శాసనసభ్యురాలు శ్రీమతి ఉత్తమ్ పద్మావతి రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మంత్రి మరియు ఎమ్మెల్యేల మార్గదర్శకత్వంలో కోదాడ పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు, సమగ్ర అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మరియు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని మంత్రికి స్వాగతం పలికారు.



# కష్టపడినవారికే ఫలితం

## 12వ వార్డు కౌన్సిలర్‌కు అభినందనలు



కోదాడ టౌన్, ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి):

కోదాడకష్టపడి పని చేసిన వారికే ఫలితం దక్కుతుందని కోదాడ పట్టణం మాజీ కౌన్సిలర్ వీరారెడ్డి పేర్కొన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని 12వ వార్డు కౌన్సిలర్‌గా గెలుపొందిన గుండపునేని పద్మావతి నాగేశ్వరరావును ఆయన మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు వేసి, శాలువాలు కప్పి అభినందించారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలంటే నిరంతర శ్రమ, సేవా భావం అవసరమని అన్నారు. గుండపునేని పద్మావతి నాగేశ్వరరావు ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేసే నాయకురాలని కొనియాడారు. ఆమె విజయం ప్రజాసేవ పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని తెలిపారు. అనంతరం గుండపునేని పద్మావతి నాగేశ్వరరావు మాట్లాడుతూ తమ గెలుపును కాంక్షిస్తూ వార్డులో ప్రచారం నిర్వహించిన మాజీ కౌన్సిలర్ వీరారెడ్డి, ఎరగాని సురేష్, నున్నం నరేష్, పర్వతం శ్రీను తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. తమ అభివృద్ధిని కోరుతూ గెలుపు కోసం కృషి చేసిన ప్రతి శ్రేయోభిలాషిని ఎప్పటికీ మర్చిపోనని అన్నారు. వార్డు అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కట్టుబడి పనిచేస్తానని ఈ సందర్భంగా ఆమె హామీ ఇచ్చారు.

# ఘనంగా యువ నేత దారోజు భాగ్యరాజ్ పుట్టినరోజు వేడుకలు



సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18(ప్రజాజ్యోతి):యువ కాంగ్రెస్ నాయకులు దారోజు భాగ్యరాజ్ పుట్టినరోజు వేడుకలు మిత్రులు మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.19 వ వార్డు యువ కాంగ్రెస్ నాయకులుగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న భాగ్యరాజ్ మునుముందు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎన్నో పదవులు అధిరోహించాలని పలువురు కొనియాడారు.ఎవరికి ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ ముందుకు వచ్చే భాగ్యరాజ్ నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.భాగ్యరాజ్ తండ్రి దారోజు జానకి రాములు టిడిపి ప్రభుత్వం తో పాటు కాంగ్రెస్ ప్రభుత్వంలో మచ్చలేని నాయకుడిగా పేరుపొందారు అని తెలిపారు.వారి కుమారుడు భాగ్యరాజ్ తండ్రి బాటలో పయనించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మిత్రులు ఎర్ర పృథ్వి రెడ్డి,షేక్ గౌస్,దార రంజిత్, రామకృష్ణ,శ్రీకాంత్ ,పవన్,ఆయాజ్,శ్రవణ్,కొత్త మల్లి,ఉదయ్,లైసన్ సాయి,అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన 32 మంది కోదాడ తేజ విద్యార్థులు

కోదాడ టౌన్, ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి):

విద్యార్థులకు క్రీడల్లో ప్రాధాన్యత ఇవ్వాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ముఖ్యమంత్రి క్రీడా పోటీలను రాష్ట్రస్థాయిలో ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. ఫిబ్రవరి నెలలో జిల్లా స్థాయిలో నిర్వహించిన వివిధ పోటీల్లో కోదాడ తేజ విద్యాలయ విద్యార్థులు (32) మంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఫుట్ బాల్ పురుషుల జట్టులో (12) మంది , బాస్కెట్ బాల్ పురుషుల జట్టులో (8) మంది, బాస్కెట్ బాల్ మహిళల జట్టులో (7) మంది, స్విమ్మింగ్ పురుషుల జట్టులో (3) చదరంగం లో ఒక్కరు , ఖో-ఖో లో ఒక్కరు చొప్పున రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు. రాష్ట్ర స్థాయి పోటీలు ఫిబ్రవరి 19 నుంచి 21 వరకు హైదరాబాద్ నందలి గచ్చిబౌలి క్రీడా మైదానంలో ఫుట్ బాల్ , చదరంగం పోటీలు జరుగుతాయి. బాస్కెట్ బాల్ పోటీలు నిజామాబాద్ లో జరుగుతాయి. కోదాడ నుంచి రాష్ట్రస్థాయి పోటీలకు (32) మంది విద్యార్థులు ఎంపిక కావడం చాలా ఆనందంగా ఉందని ప్రిన్సిపాల్ రమాదేవి తెలిపారు. ఈ సందర్భంగా క్రీడల్లో శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు సౌజన్య, సురేష్ లను అభినందించారు.




# సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18(ప్రజాజ్యోతి):సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు వస్రాం తండాలో ఆ వార్డు కౌన్సిలర్ ధరావత్ విజయ చక్రు నాయక్ ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ మహారాజ్ 287 జయంతి ఉత్సవాలను, బోగ్ భండార్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య సంజీవ్ నాయక్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ కేవలం గిరిజనుల ఆరాధ్య దైవం మాత్రమే కాదని, అందరికీ ఆరాధ్యుడేనని అన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గాన్ని అనుసరిస్తూ, బంజారా సాంస్కృతిని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.అహింసావాదం, నిజాయితీ, ప్రకృతి ఆరాధనను



బోధిస్తూ బంజారాల అభ్యున్నతికి, మూఢనమ్మకాలను తొలగించడానికి జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. అభివృద్ధిలో మరింత పురోగతి సాధించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్లు చంద్రశేఖర్, లాలు నాయక్, సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాం నాయక్,జిల్లా కార్యదర్శి సేవ్య నాయక్, సైదా నాయక్,శివ, వినోద్, భాను, బలరాం, హుస్సేన్, దారాసింగ్, తరుణ్, నగేష్, పవన్, మున్నా, హరిప్రసాద్, కృష్ణ, తుకారాం,లింగా తదితరులు పాల్గొన్నారు.

# బిఎన్ తిమ్మాపురం గ్రామ సమస్యలు పరిష్కరించండి. కలెక్టర్ కు ఎడ్ల సత్తి రెడ్డి వినతి

**భువనగిరి, రూరల్ ఫిబ్రవరి**

18 (ప్రజాజ్యోతి)బిఎన్ తిమ్మాపురం సమస్యలను,గురించి గ్రామ పెద్దలు భువనగిరి మాజీ సింగిల్విండో చైర్మన్ ఎడ్ల సత్తి రెడ్డి ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హన్మంత రావు ని కలిసి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ తో ఎడ్ల సత్తి రెడ్డి మాట్లాడుతూ మా గ్రామం బస్వపురం రిజర్వాయర్ లో ముంపునకు గురవుతున్నందున దున గ్రామానికి సంబంధించిన ఇండ్ల నష్టపరిహారం త్వరగా ఇప్పిం చాలని,ఇండ్ల నష్టపరిహారం వస్తే నూతన గ్రామంలో నిర్వాసితులు ఇండ్లు నిర్మించు కునే అవకాశం, కలుగు తుందనిమరియు మాకు భువనగిరి పట్టణ పరిధిలోని హుస్నాబాద్,వద్ద కేటాయించిన పునరావాస నూతన గ్రామంలో మౌలిక వసతులు డ్రైనేజీ, వాటర్, రోడ్లు,బడులు,దేవాలయాల నిర్మాణలు త్వరగా ఏర్పాటు చేయించాలని,సెక్టార్ 1లోని రోడ్డు కోసం ఆ భూమి ఇచ్చే రైతులు కూడా సానుకూలంగా,ఉన్నందున,ఆ రైతులతో మాట్లాడి రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయించాలని కోరారు. నూతన గ్రామంలో మా నిర్వాసితులు అందరూ ఇండ్ల నిర్మాణం చేపడుతున్నందున రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకొని మంచి నీటి నల్లాలు ప్రారంభించి,నీటి సమస్యను తొలగించే విదంగా కృషి చేయాలని కోరారు. మిగిలి,ఉన్న పట్టా మరియు కబ్జా రైతుల నష్టపరిహారాన్ని కూడా త్వరగా ఇప్పించాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్



మాట్లాడుతూ పునరావాసం గ్రామం మౌలిక వసతుల అభివృద్ధి కోసం కాంట్రాక్టర్ కి,10 కోట్లు,మంజూరైనందున, ప్రభుత్వం సహకారంతో సాధ్య మైనంత తొందరలో నూతన గ్రామాన్ని అభివృద్ధి చేసి మీ ముంపు గ్రామం,సమస్యలపై అన్ని రకాల ప్రభుత్వ అధికారులతో మాట్లాడి తొందరలో సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఉడుత శారదా ఆంజనేయులు యాదవ్,6వ వార్డు సభ్యులు జిన్న నర్సింహ,మాజీ వార్డు సభ్యులు వళ్ళందస్ పరమేష్,రచ్చ మార్కం డేయ,రావుల మహిపాల్ గ్రామస్థులు పాల్గొన్నారు.

# సొంత ఖర్చులతో రోడ్డు మరమ్మతులు...



**హాలియా, ఫిబ్రవరి18(ప్రజా జ్యోతి)**

హాలియా మున్సిపల్ పరిధిలోని బొడ్రాయి బజార్ రహధారిని మరమ్మత్తు చేయించమని గతంలో వార్డు ప్రజలు అధికారుల దృష్టికి తీసుకెళ్లగా ఫలితం లేదు. దీంతో ప్రధాన రహదారి పాడై వాహనదారుల రాకపోకల ఇబ్బందులు గుర్తించిన వార్డు కౌన్సిలర్ మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్ బుధవారం తన సొంత నిధులతో మట్టి పోసి ప్రోక్లైన్ తో మరమ్మతులు చేయించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ వార్డు లో అపరిష్కృతంగా ఉన్న ఎటువంటి సమస్యనైనా ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి గారి సహకారంతో సమస్య పరిష్కారం దిశగా పనిచేయడం జరుగుతుందన్నారు. ప్రజా సమస్యల పట్ల తక్షణమే స్పందించిన ఆయనను వార్డు ప్రజలు అభినందించారు. రహదారి బాగుపడటంతో వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో వార్డు యువత పాల్గొన్నారు.

# పోతరాజు కుంటను పునరుద్ధరించాలి

**సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్ కుమార్**

చిట్యాల ఫిబ్రవరి 18(ప్రజా జ్యోతి ప్రతినిధి): పోతరాజు కుంటను పునరుద్ధరణ చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్ కుమార్ డిమాండ్ చేశారు. చిట్యాల పట్టణంలోని పోతరాజు కుంటను బుధవారం నాడు సిపిఐ ఆధ్వర్యంలో పరిశీలించి అనంతరం మాట్లాడుతూ కుంటలో మున్సిపాలిటీ కి చెందిన చెత్తను డంపింగ్ చేయడం మూలంగా వర్షాకాలంలో నీరు నిల్వ ఉండడంతో జాతీయ రహదారి పై రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని అన్నారు. జాతీయ రహదారిపై అధికారుల నిర్లక్ష్యం మూలంగా నిత్యం వాహనదారులకు పలు ప్రమాదాలు గురి కావడం




జరుగుతుంది. తక్షణమే జాతీయ రహదారి పనులను వెంటనే పూర్తి చేసేందుకు అధికారులు తగు చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎండి అక్బర్, సహాయ కార్యదర్శి జిల్లా సత్యం, పట్టణ కార్యదర్శి ఎస్కే షరీఫ్,నాయకులు దేశ గాని బాలరాజు, గుండాల సత్తయ్య, పి దేవేందర్, ఏళ్ళ రవి, కృష్ణ, మేండే నరసింహ, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేత

**చిట్యాల ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

చిట్యాల మున్సిపాలిటీ లో పదో వార్డుకు చెందిన దాసరి పెద్ద నరసింహ భార్య దాసరి పద్మ గత కొద్దిరోజులు అనారోగ్యంతో బాధపడుతుండగా విషయం తెలుసుకున్న నకరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం వైద్య ఖర్చులు నిమిత్తం 5 వేల రూపాయలు



అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిలువేరు శేఖర్, దాసరి వెంకటేశం, కంభంపాటి సతీష్, తీగల కిరణ్, మంచాల గణేష్, జడల సుమన్, అమరోజు మదన్, దాసరి బిక్షం, దాసరి స్వామి, అనిమల పరమేష్, దాసరి గోపాల్, బొప్పని హరిబాబు, దేశట్ల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పిచ్చి మొక్కలను తొలగించిన మున్సిపల్ చైర్మన్ బాలమణి

**ఆలేరు ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి**

ఎన్నికల ముందు హామీలు ఇచ్చిన మొదటి పనీ సొంత నిధులతో జెసిబి ని తీసుకొచ్చి పిచ్చి మొక్కలను ముండ్ల కంపలను తొలగించడంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ బీజన బాలమని భాస్కర్ ముందుండి చేశారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో మార్కండేయ గుడి దగ్గరలో కంపచెట్లను పిచ్చి మొక్కలను తొలగించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాన్ని గెలిచిన వెంటనే అమలు చేశామన్నారు. మార్కండే గుడి దగ్గర కంబ చెట్లు పిచ్చి మొక్కలు చెత్తాచెదారం ఉండడం వల్ల పాములు తేళ్లు విషపురుగులు ఇండ్లలోకి వస్తున్నాయని చెప్పడంతో వెంటనే ఆ సమస్య తీర్చడంలో ముందున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు సిద్ధులు ,వెంకటేష్, గిరి ,వెంకటేష్, యాదగిరి ,సత్యనారాయణ, నాగరాజు ,తదితరులు పాల్గొన్నారు.




# మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులుకు ఘన సన్మానం

నాంపల్లి, ఫిబ్రవరి,18(ప్రజా జ్యోతి):చండూర్ మున్సిపల్ తొలి చైర్మన్ ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులుకు నాంపల్లి మండల కేంద్రంలోని గాంధీజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఉపాధ్యాయ బృందం ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం బొకే అందజేసి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు, ప్రిన్సిపల్స్ సామల వెంకటేశం, చిలుకూరి రామేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని అభినందనలు తెలిపారు.



# ఎల్ఐసీ భవన నిర్మాణానికి భూమి కేటాయింపునకు కృషి

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని బాబు**

**మున్సిపల్ వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి**

**ఎల్ఐసీ ఏజెంట్ల సంక్షేమానికి అండగా ఉంటాం**

**డివిజన్ అధ్యక్షులు పి. రామస్వామి**

**కోదాడ టౌన్,ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలో ఎల్ఐసీ భవన నిర్మాణానికి ప్రభుత్వ భూమిని కేటాయించే విధంగా రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరిలు హామీ ఇచ్చారు. కోదాడలో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఏజెంట్ల సమైక్య భవనం (లియాఫీ) 8వ వార్షికోత్సవం, అలాగే ఎల్ఐసీ కార్యాలయం ప్రారంభించి 40 ఏళ్లు పూర్తయిన సందర్భంగా కోదాడ లియాఫీ అధ్యక్షులు కంజుల మోహన్ రెడ్డి అధ్యక్షతన బుధవారం నిర్వహించిన వార్షికోత్సవ వేడుకల్లో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. నాలుగు దశాబ్దాలుగా కోదాడ ప్రాంత ప్రజలకు విశేష సేవలు అందిస్తున్న ఎల్ఐసి కార్యాలయానికి సొంత భవన నిర్మాణానికి ప్రభుత్వం నుంచి స్థలం కేటాయించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు.అనంతరం లియాఫీ డివిజన్ అధ్యక్షులు పి. రామస్వామి మాట్లాడుతూ ఎల్ఐసీ సంస్థ అభివృద్ధిలో ఏజెంట్లు వెన్నెముకలా పనిచేస్తున్నారని, అయితే వారి సమస్యల పట్ల యాజమాన్యం సరైన రీతిలో స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెంట్ల సంక్షేమం మరియు వారి సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ





సమావేశంలో కోదాడ లియాఫీ అధ్యక్షులు కంజుల మోహన్ రెడ్డి, డివిజన్ సెక్రెటరీ సునీల్ కుమార్, కోశాధికారి రమణారెడ్డి, జోనల్ లీడర్ కొప్పోజు సూర్యనారాయణ, సెక్రటరీ మల్లేష్, కోశాధికారి వీరయ్య, బ్రాంచ్ మేనేజర్ రమేష్ రెడ్డి, ఏబిఎం రాము, పోతుగంటి వెంకటాద్రి, డివో సైదా, సైదులు, విజయశంకర్, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



# రానున్న రెండేళ్లలో నల్గొండ పట్టణాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతాం

**38వ డివిజన్, 41 వ డివిజన్ లలో సుమారు కోటి 30 లక్షల రూపాయల వ్యయంతో అభివృద్ధి చేయనున్న పార్కుల పనులకు శంకుస్థాపన**

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**నల్గొండ ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

రానున్న రెండేళ్లలో నల్గొండ పట్టణాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 38వ డివిజన్, 41 వ డివిజన్ లలో సుమారు కోటి 30 లక్షల రూపాయల వ్యయంతో అభివృద్ధి చేయనున్న పార్కుల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశాలలో మంత్రి మాట్లాడుతూ నల్గొండ పట్టణంలోని పార్కులన్నీటిని మోడల్ పార్కులుగా తీర్చిదిద్దుతామని, రాష్ట్ర రాజధాని హైదరాబాదులో ఉన్నట్లుగా అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శానిటేషన్, తాగునీటికి అత్యంత ప్రాధన్యత ఇవ్వడం జరుగుతుందని, పట్టణానికి 24 గంటలు మంచినీటి సరఫరా ఉండేలా లతీఫ్ షాబ్ గుట్ట వద్ద ఇదివరకే తాగునీటి సరఫరాకు శంకుస్థాపన చేయడం జరిగిందని, శానిటేషన్ విషయమైఇక పై పట్టణంలో ఆకస్మిఖ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, మేయర్, డిప్యూటీ మేయర్



తో సహా కార్పొరేటర్లు కూడా ఈ విషయంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. లో వోల్టేజ్ సమస్యను తొలగించేందుకు పట్టణం చుట్టూ సబ్స్టేషన్ల నిర్మాణంతో పాటు, లైన్ల షిఫ్టింగు వంటివి చేపట్టామని, 900 కోట్ల రూపాయలతో ఔటర్ రింగ్ రోడ్డు పనులు జరుగుతున్నాయని, అంగన్వాడీ కేంద్రాలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామని, బొట్టుగూడ మాదిరిగానే మరికొన్ని పాఠశాలలను అభివృద్ధి చేస్తామని, 20 కోట్ల రూపాయలతో చేపట్టిన న్యాక్ భవనం నిర్మాణంలో ఉందని, 84 కోట్ల రూపాయలతో అడ్వాన్స్ ట్రైనింగ్ కేంద్రాన్ని పూర్తి చేయడం జరిగిందని, ఎస్ఎల్ బిసీ సొరంగం లైనింగ్ పనులు నిన్నటి నుండి ప్రారంభమయ్యాయని, బ్రాహ్మణ వెల్లేముల ద్వారా సాగునీటిని అందిస్తున్నామని, లతీఫ్ షాబ్ గుట్ట, బ్రహ్మంగారి గుట్టకు ఘాట్రోడ్ల నిర్మాణం, ఔటర్ రింగ్ రోడ్డు, 8 సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని, పట్టణాన్ని రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేస్తామని, రాబోయే రెండు సంవత్సరాలలో స్మార్ట్ సిటీ ఎలా ఉంటుందో చూపిస్తామని తెలిపారు. అంతేకాక పారిశ్రామికంగా నల్గొండ ను అభివృద్ధి చేసి పారిశ్రామిక హబ్ గా తీర్చిదిద్దామని, అన్ని కాలనీలలో పార్కులు, రోడ్లు, డ్రైనేజీ అన్ని వసతులతో అభివృద్ధి చేస్తామని, సమస్యలను ప్రజలు సమస్యలను మేయర్ లేదా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఇకపై నల్గొండ పట్టణం ప్రశాంతతకు మారుపేరుగా ఉండేలా రౌడీయిజం, గంజాయిజల పై ఉక్కు పాదం మోపుతామని, పేదవాడి అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని, పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ విప్, శాసన సభ్యులు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో పార్కుల అభివృద్ధికి పెద్ద ఎత్తున చర్యలు చేపట్టడం అభినందనీయమని అన్నారు. పార్కుల్లో ప్రజలకు ఉపయోగపడే విధంగా ఆహ్లాదంతో పాటు, వాకింగ్ ట్రాక్లు ఏర్పాటు చేయడం సంతోషమని, దీనిని ఆదర్శంగా తీసుకొని ఇతర మున్సిపాలిటీలో సైతం అభివృద్ధి కార్యక్రమాలను చేయాలని, అలాగే నల్గొండలో తాగునీరు, శానిటేషన్, డ్రైనేజీ, సిసి రోడ్ల నిర్మాణం బాగున్నాయని తెలిపారు. కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ పట్టణవాసులు సేదదీరేందుకు పార్కులు ఉపయోగపడతాయని, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి ఆదేశాల మేరకు పట్టణంలోని అన్ని పార్కులు అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక





రూపొందిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు పార్కుల నిర్వహణలో భాగస్వాములు కావాలని, బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాల అంతర్జాతీయ ప్రమాణాలతో కూడుకొని ఉందని, నాణ్యమైన విద్య, అహ్లాదకరమైన వాతావరణంలో అందించడంలో ప్రజలు సహకరించాలని కోరారు. మున్సిపల్ కార్పొరేషన్ లో శానిటేషన్ హైజీన్ ముఖ్యమని, అందువలన ప్రజలు బయట ఎక్కడపడితే అక్కడ చెత్త వేయవద్దని, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, నల్గొండలో ఉష్ణోగ్రతల ను దృష్టిలో ఉంచుకుని ఎండ వేడిని తగ్గించేందుకు పచ్చదనాన్ని పెంపొందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, నల్గొండను రాష్ట్రంలోనే ఉన్నత కార్పొరేషన్ గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పట్టణంలో పార్కుల్లో అహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడమే కాకుండా, ప్లేగ్రౌండ్ ఆట వస్తువులు, సుందరీ కరణ, పార్కులకు వచ్చిన వారు సేద తీరేందుకు అన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని, చెత్త రహిత కార్పొరేషన్ గా నల్గొండ ను అభివృద్ధి చేయాలన్నదే మంత్రి ఉద్దేశమని, దీనికి అందరూ సహకరించాలని కోరారు. డిప్యూటీ మేయర్ ఆశ్రఫ్ అలీ మహమ్మద్, కార్పొరేటర్లు వేదశ్రీ, సాయి, కేసాని వేణుగోపాల్ రెడ్డి తదితరులు మాట్లాడారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శరత్చంద్ర, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ పరశురాం,తదితరులు ఉన్నారు.



# యూరియా పంపిణీ లో అన్యాయంపై నిరసన

దామరచర్ల, ఫిబ్రవరి 18,( ప్రజాజ్యోతి ):

ప్రైవేటు ఫర్టిలైజర్ షాపులకు అక్రమంగా యూరియా లోడ్లు లోడ్లు సప్లై చేపిస్తూ ప్రైవేటు ఫర్టిలైజర్స్ యాజమాన్యం అట్టి లోడ్లను ఆన్లైన్లో పెట్టకుండా రైతులను మోసం చేస్తున్నందుకు నిరసనగా దామరచర్ల మండల కేంద్రంలోని రైతు వేదిక ముందుబుధవారం బీసీ,ఎస్సీ, ఎస్టీ సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్ మాట్లాడుతూ దామరచర్ల మండలంలో రైతులకు యూరియా కొరత కృత్రిమంగా సృష్టిస్తూ పిఎసిఎస్, ఆగ్రో సెంటర్లలో యూరియా వచ్చినప్పుడు మాత్రం ఆన్లైన్లో బుక్ చేసుకోండని రైతులకి సలహాలిస్తున్న అధికారులు, ప్రైవేటు ఫర్టిలైజర్స్ షాపులలో యూరియా లోడ్లు దిగినప్పుడు మాత్రం యూరియా ఆన్లైన్లో బుక్ చేసుకోండిఅని రైతులకు మెసేజ్ ఇవ్వకపోవడం పై ప్రశ్నించారు. దామరచర్ల మండల ఏవో ప్రైవేటు ఫర్టిలైజర్ షాపుల యాజమాన్యానికి వత్తాసు పలకడం ఎంతవరకు సమంజసమని అన్నారు. అంతేకాకుండా ప్రైవేటు ఫర్టిలైజర్స్ యాజమాన్యాలు యూరియా లోడ్లు వారి షాపులలో దిగినప్పటికీ వారు ఆన్లైన్లో సమాచారం ఇవ్వకుండా వారికి తెలిసిన రైతుల దగ్గర ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం తీసుకొని దగ్గర పెట్టుకొని అట్టి దిగిన లోడ్ల యూరియాను వారి టచ్ మొబైల్ లో బుక్ చేసుకొని అట్టి యూరియాను ఒక బ్యాగు కి సుమారు రూ. 500 నుంచి రూ.1000కి అమ్ముకొనినిరక్షరాస్యులైన రైతులను మోసం చేస్తున్నారన్నారు. ఈ మోసానికి దామరచర్ల మండల అగ్రికల్చర్ ఆఫీసర్ సహకరించడం ఎంతవరకుసమంజసమని ఆరోపించారు. ఇట్టి విషయంపైమిర్యాలగూడ డివిజన్ అగ్రికల్చర్ ఆఫీసర్ కి ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేదన్నారు.అదేవిధంగా దామరచర్ల మండలంలో అనేక ప్రైవేటు ఫర్టిలైజర్ షాపులలో నకిలీ




విత్తనాలు,నకిలీ మందులు గుంటూరు నుండి తెచ్చుకొని ఫర్టిలైజర్ షాపు యాజమాన్యాలు రైతుల నుండి లక్షల రూపాయలు అక్రమంగా గుంజుకునే ప్రయత్నం చేస్తున్నా అగ్రికల్చర్ ఆఫీసర్ ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు.గతంలో దామరచర్ల మండల అగ్రికల్చర్ ఆఫీసర్ గా పని చేసిన నూతన్ కుమార్ ప్రైవేటు ఫర్టిలైజర్ షాపులపై తనిఖీలు చేసి నకిలీ విత్తనాలను నకిలీ మందులను గుర్తించారని, ప్రస్తుతం పని చేస్తున్న ఏవో ప్రైవేటు ఫర్టిలైజర్ షాపులపై ఎందుకు తనిఖీలు నిర్వహించడం లేదో చెప్పాలన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి దామరచర్ల మండలంలో ప్రైవేటు ఫర్టిలైజర్ షాపు యాజమాన్యాలు చేస్తున్నటువంటి అక్రమాలను అరికట్టి నిరుపేద,నిరక్షరాస్యులైన రైతులకు న్యాయం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సందాల శంబయ్య మాదిగ, దామరచర్ల మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు గుగులోతు శారద నాయక్, రైతులు అశోక్, కాతోజు రమేష్, కంభంపాటి నాగేందర్, శ్రీనివాస్,రాజు, పాచు నాయక్, శ్యామ్ సుందర్ మాదిగ, రజిని, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలనాథ స్వామి దేవాలయంపై శంకు చక్రాల స్థాపన



చిట్యాల ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి ప్రతినిధి):

చిట్యాల మండలం పెద్ద కాపర్తి గ్రామంలో బుధవారం శ్రీ శ్రీ శ్రీ భూ సమేత తిరుమలనాథ స్వామి దేవాలయం లో హోమము, దేవాలయంపై శంకు చక్రాల స్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శంకు చక్రాల దాత, సర్పంచ్ ఘోరం అధ్యక్షులు కాటం వెంకటేశం పద్మ దంపతులు ఆలయ చైర్మన్ ఓర్సు రాజకుమార్ దంపతులు పాల్గొన్నారు అనంతరము మాట్లాడుతూ భూ సమేత తిరుమల నాద స్వామి బ్రహ్మోత్సవాలకు విచ్చేయు భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఊరుమడ్ల, చిన్నకాపర్తి, పిట్టంపల్లి, తాళ్ల వెల్లంల సర్పంచులు సాగర్ల భాను శ్రీ బిక్షం, ఆవుల సుందర్ యాదవ్, అందే రాములు, జోగు సురేష్ మాజీ ఎంపీటీసీ ముద్దసాని నీతా రమణారెడ్డి, ఉపసర్పంచ్ సైదులు, డైరెక్టర్లు ఏర్పుల యాదమ్మ నరసింహ, చల్లమల్ల మసూద్ రెడ్డి, జిల్లా నరసింహ, యాదయ్య, సాగర్ల నవ్య శ్రీ, నాగరాజు, మర్రి హరీష్ రెడ్డి,జిల్లా ప్రశాంత్, ఎద్దుల అజిత్ రెడ్డి, తెలుసూరి సైదుల, నూతి వెంకటేశం, కిరణ్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పవిత్ర రంజాన్ మాసం సందర్బంగా ముస్లింలకు అన్ని వసతులు కల్పించాలని అదనపు కలెక్టర్ ..

భువనగిరి,ఫిబ్రవరి 18

(ప్రజాజ్యోతి)ముస్లిం ల పవిత్ర రంజాన్ మాసం ప్రారంభ మవుతు న్నందున,యాదాద్రి భువనగిరి జిల్లాలోని మసీదులు,వద్ద అన్ని మౌలిక వసతులు కల్పించాలని,జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం మినీ మీటింగ్ హాలులో రంజాన్ మాసం,పురస్కరించుకొని శాంతి సంఘ సమావేశం జిల్లా అదనపు కలెక్టరు అధ్యక్షతన నిర్వహించబడం జరిగింది..ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.పవిత్ర రంజాన్ మాసం ఏర్పాట్ల పై సంబంధిత శాఖలకు కేటాయించిన విధులను సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. నమాజ్ వేళ లో కరెంటు ఉండేలా చూడాల న్నారు. రంజాన్,మాసం లో కరెంట్, మంచినీరు,వంటి సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మసీదుల వద్ద పరిష్టమైన పారిశుధ్య పనులు చేపట్టాలని, మంచినీరు సౌకర్యం కల్పించాలని,వీధి దీపాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని,విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని,ముఖ్యంగా ప్రార్థనా సమయాలలో విద్యుత్ ప్రసారం ఉండేలా చూడాలని ఆదేశించారు.మున్సిపాలిటీ వార్డులలో,మంచినీరు సమయానికి వచ్చే లా చూడాలన్నారు.మంచి నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని,సంబంధిత అధికారులను ఆదేశించారు. సోదరభావంతో ప్రశాంత వాతావరణంలో జరుపుకునే రంజాన్ మాసం అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. మతసామరస్యానికి ప్రతీక గా జిల్లాను నిలపాలన్నారు. అదే విధంగా,అడిషనల్ ఎస్పీ లక్ష్మి నారాయణమాట్లాడుతూ పవిత్ర,రంజాన్ మాసంలో మసీదుల వద్ద అన్ని ఏర్పాటు లు చేస్తామని,రంజాన్ మాసంలో పూర్తి బందోబస్తు ఉంటుందని, సెక్యూరిటీని ఏర్పాట్లు చేస్తామని, అందరి సహకారంతో సామరస్య వాతావరణంలో రంజాన్ మాసం,నిర్వహించుకోవడం జరుగుతుందని



తెలిపారు.అలాగే మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ మాట్లాడుతు రంజాన్ మాసం లొ హోటల్ లు తెరిచి ఉండే విధంగా అలాగే ఉపవాసం దీక్ష సమయం లొ వెహికిల్ చెకింగ్ నుండి మినహాయింపు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి,జయమ్మ,భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి పోలీస్ అధికారులు మత పెద్దలు,మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఎండి ఇంతియాజ్ అహ్మద్ ప్రధాన కార్యదర్శి ఎండి ఇష్తియాక్ అహ్మద్ కౌన్సిలర్ లు లయాఖ్ అహ్మద్,శేక్ మీరా, మైనారిటీ డిపార్ట్మెంట్ జూనియర్ అసిస్టెంట్ మజీద్,అమీన్ మెమన్ అతహర్,యూనుస్ మైనారిటీ నాయకులు సయ్యద్ అఫ్జల్ సంబంధిత అధికారులు మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కల్మెట్ తండాలో ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు.

పాలకవీడు, ఫిబ్రవరి 18(ప్రజా జ్యోతి ):

బంజారాల ఆరాధ్య దైవం, సంత్ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలు మండల పరిధిలోని కల్మెట్ తండాలో అత్యంత వైభవంగా జరిగాయి. స్థానిక రామాలయం వద్ద నిర్వహించిన ఈ వేడుకల్లో భాగంగా సేవాలాల్ మహారాజ్, మేరమా భవానీ మాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, సాంప్రదాయబద్ధంగా 'భోగ్ భండార్' కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పాలకవీ డు ఎస్సై కోటేష్, డి.సి.ఎల్ డి.జి.ఎం నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ.. బంజారాల చరిత్ర, వారి అచార వ్యవహారాలు సమాజానికి ఆదర్శప్రాయమని కొనియాడారు. గిరిజన సంస్కృతిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమ నిర్వాహకులు, జన్పహాడ్ దర్గా ఉపసర్పంచ్ రాజు రాథోడ్, బి.ఆర్.ఎస్ సోషల్ మీడియా ప్రతినిధి వెంకటేశ్వర్లు, గిరిజన శక్తి రాష్ట్ర కార్యదర్శి మధు నాయక్ మాట్లాడుతూ.. ప్రతి బంజారా బిడ్డ సేవాలాల్ మహారాజ్ చూపిన శాంతి మార్గంలో నడవాలని, ఆయన చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ ఉత్సవాల్లో , మాజీ ఎంపిటిసి వెంకటి , నాయకులు బాలు నాయక్, మోతిలాల్, ప్రకాష్ నాయక్, రమేష్ నాయక్, లింగా నాయక్, లక్ష్మ, రవి, రాంబాబు, వాలు, నరేష్, సాయి నాయక్ పాల్గొన్నారు.



# ఘనంగా పారునంది భాస్కర్ జన్మదిన వేడుకలు



ఆలేరు ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టీజీఎస్పీడీసీఎల్ కాంట్రాక్టర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పారునంది భాస్కర్ 51 గొడవ జన్మదిన వేడుకలను హైదరాబాద్లోని విద్యుత్ గిరిజన భవన్ లో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి అసోసియేషన్ కార్యదర్శి మహిపాల్ రెడ్డి రంజిత్ రెడ్డి విశ్వేశ్వరరావు రాములు హాజరై వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి పుట్టినరోజు రోజు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు శశి తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల వారికి సమన్యాయం చేసిన ఎమ్మెల్యే కి పాలాభిషేకం

భువనగిరి,ఫిబ్రవరి 18

(ప్రజాజ్యోతి)అంబేద్కర్,బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాల వేసి,ఎమ్మెల్యే చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన అనంతరం 22వవార్డు కౌన్సిలర్ జాలిగం విగ్నేష్ మాట్లాడుతూ భువనగిరి పట్టణంలో మునిసిపల్,ఎన్నికల సందర్భంగా,జనరల్ మహిళా చైర్మన్,స్థానంలో మరియు జనరల్,వైస్ చైర్మన్ స్థానంలో ఇద్దరు,బిసిలకు ముఖ్యంగా అత్యంత వెనుకబడిన కులం (ఎంబీసీ )విశ్వబ్రాహ్మణ కులానికి చైర్మన్,మరో బిసి కి వైస్ చైర్మన్ (ఇద్దరు



మహిళలు)అలాగే జనరల్ స్థానంలో,ఎస్సి లకు టికెట్ ఇచ్చి,అన్ని రకాల సహాయ సహకా రాలు చేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్



కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతు న్నానని అన్నారు.భువనగిరి నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు పెడుతుందని, గతంలోఎన్నడు లేనివిధంగా 22స్థానాలను కైవసం చేసుకుని,ఎవరి సహకారం లేకుండా మునిసిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ పదవులను కైవసం చేసుకున్న ఘనత కేవలం కుంభం అనిల్ కుమార్ రెడ్డి మరియు కీర్తి రెడ్డి కె దక్కుతుందని,వారి నాయక త్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని అన్నారు.ఈకార్యక్రమంలో సళ్ళ,కిశోర్,బట్టు మహేందర్ బుషపాక మనీష్,బుషపాక రాకేష్, కోళ్ల ప్రవీణ్, కొండమ డుగు రాజు, ప్రమోద్ మని సాదిక్,వరుణ్,శివ గణేష్ నరేష్,నాగేంద్ర,బాబు,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# శీర్షిక: ఛత్రపతి శివాజీ మహారాజ్

శివనేరి కొండపై ఉదయించిన సూర్యుడు
రాయగఢ్ కోటలో వెలిగిన వీరుడు
హిందూ సామ్రాజ్య స్థాపకుడు
అపర రాజకీయ దురంధరుడు
ఆలేరు ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి
గెరిల్లా యుద్ధతంత్రంతో మొఘలులను
వణికించిన సింహానివి
పరాయి పాలనపై సింహగర్జన చేసిన సింహానివిఅన్యాయాన్ని ఎదిరించిన అజేయుడివి
పరాక్రమంతో గెలిచిన మహనీయుడివి
పిన్న వయసులోనే మొదటి యుద్ధం చేసి బీజాపూర్ సామ్రాజ్యానికి చెందిన తోర్నాకోటను స్వాధీనం చేసుకొన్న యోధుడివిచేతక్ (గుర్రం)ను అధిరోహించి
ఏ ఒక్క యుద్ధంలోనూ ఓటమి ఎరుగని యోధుడివి
ఛత్రపతి శివాజీ మహారాజ్ గారి జయంతి
ఫిబ్రవరి 19 సందర్భంగా ఆ మహనీయుడికి
ఇవే మా ఘన నివాళులు
శ్రీమతి మంజుల పత్తిపాటి(కవయిత్రి)
మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్
యాదాద్రి భువనగిరి జిల్లా
తెలంగాణ రాష్ట్రం
చరవాణి 9347042218



# అమరారపు శ్రీనివాస్‌ను పరామర్శించిన గుడిపాటి నరసయ్య

కోదాడ టౌన్,ఫిబ్రవరి 18 ( ప్రజా జ్యోతి):

ఇటీవల ద్విచక్ర వాహనంపై వెళ్తూ ప్రమాదానికి గురైన జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు అమరారపు శ్రీనివాస్‌ను సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య పరామర్శించారు. ఆసుపత్రిలో చికిత్స పొంది ప్రస్తుతం కోదాడలోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న శ్రీనివాస్‌ను బుధవారం నరసయ్య స్వయంగా కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడిగా పదవి బాధ్యతలు చేపట్టిన నరసయ్యను శాలువాతో ఘనంగా



సన్మానించారు ఈ పరామర్శలో కాంగ్రెస్ నాయకులు గంధం యాదగిరి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చండూరు మున్సిపల్ కౌన్సిల్ తొలి సమావేశం ఏర్పాటు

చండూరు ఫిబ్రవరి 18(ప్రజా జ్యోతి)

నల్గొండ జిల్లా చండూరు మున్సిపల్ కౌన్సిల్ తొలి సమావేశం బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ మొదటి సమావేశం విజయవంతంగా నిర్వహించబడింది. సమావేశంలో భాగంగా ప్రస్తుతం కొనసాగుతున్న పనులు,పెండింగ్‌లో ఉన్న పనులపై విస్తృతంగా చర్చించారు.అలాగే 15 కోట్ల రూపాయల ప్రాజెక్ట్‌లో భాగంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనుల గురించి సమగ్రంగా సమీక్షించారు. ప్రజలకు అత్యంత ముఖ్యమైన ప్రాజెక్టులను త్వరితగతిన ప్రారంభించే విధంగా కార్యాచరణ చేపట్టాలని కౌన్సిల్ నిర్ణయించింది.అదేవిధంగా పట్టణంలో పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని సభ్యులు ఏకగ్రీవంగా అభిప్రాయపడ్డారు. ఇట్టి కార్యక్రములో చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు,వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కమీషనర్ ఎల్. మల్లేశం, కౌన్సిలర్లు తెలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్, భుషిపాక వాసు,సామ సుజాత యాదవ రెడ్డి, జెల్ల ధనమ్మ శ్రీనివాసులు, కొండ్రెడ్డి మధు, కోడి సుష్మ వెంకన్న, కలిమికొండ పారిజాత



జనార్దన్,కటకం రమేష్, వార్డ్ ఆఫీసర్ సాయి రామ్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# గిరిజన జాతికి స్ఫూర్తి సంత్ సేవాలాల్ మహారాజ్ - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

## యాదాద్రి ప్లాంట్ లో భోగ్ బండార్ వేడుకలు

**దామరచర్ల, ఫిబ్రవరి 18,( ప్రజాజ్యోతి ):**

గిరిజన జాతికి స్ఫూర్తి ప్రదాత సంత్ సేవాలాల్ మహారాజ్ అని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. బుధవారం దామరచర్ల మండలంలోని యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ లో ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో భాగంగా ప్రత్యేక పూజలు బండార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, రాష్ట్ర నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్ లతో కలిసి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమం కోసం అభివృద్ధి కోసం కృషి చేసిన మహానుభావుడు సంత్ సేవాలాల్ అని అన్నారు. ఆయన జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించటం కాంగ్రెస్ పార్టీ నిబద్ధ సంక్షేమం పట్ల ఉన్న శ్రద్ధ కు నిదర్శనం అన్నారు. అనంతరం వైటిపిఎస్ ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ లను ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వీర్లపాలెం సర్పంచ్ నేనావత్ శ్రావణి నాగు





నాయక్, డిసిసి ప్రధాన కార్యదర్శి కొర్ర నాగు నాయక్, వై టి పి ఎస్ ఉద్యోగులు, గిరిజన నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# షారాజీపేటలో స్వచ్ఛభారత్




**ఆలేరు ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాల్ ఇంటర్స్ జాతీయ సేవ పథకంలో భాగంగా బుధవారం షారాజీపేట గ్రామంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం ప్రైమరీ స్కూల్ మరియు హై స్కూల్ తెలంగాణ క్రీడ ప్రాంగణం చుట్టూ నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్లు శుభ్రం చేసి పిచ్చి మొక్కలు తొలగించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డైరెక్టర్ నల్లబోలు, ముత్యాలు, వానిటర్స్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాతా శిశు కేంద్ర భవన నిర్మాణాలను వేగవంతం చేయాలి

**నెల రోజుల్లో ప్రారంభానికి సిద్ధంగా ఉండాలి**

**వారం రోజుల్లో అధికారులతో సమీక్ష నిర్వహిస్తా**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18(ప్రజాజ్యోతి):మాతా శిశు కేంద్ర భవన నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేసి వచ్చే నెలలో ప్రారంభానికి సిద్ధంగా ఉంచాలని సంబంధిత శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు.బుధవారం సూర్యాపేట మాత శిశు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.కోదాడలో నవజాత శిశువును వదిలేసిన ఘటనపై జిల్లా కలెక్టర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఆడ



శిశువులను పుట్టగానే వదిలేయడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు.సూర్యాపేట ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో ఉయ్యాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎవరైతే పిల్లలను వద్దనుకుంటారో ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన ఉయ్యాలలో శిశువును ఉంచాలని సూచించారు.కోదాడలో నవజాత శిశువును కాపాడిన ఏఎన్ఎంను కలెక్టర్ అభినందించారు.వచ్చే నెలలోపు మాత శిశు కేంద్రం పైన నిర్మిస్తున్న భవన నిర్మాణాలను పూర్తి చేసి సిద్దంగా ఉంచాలని ఆదేశించారు.వచ్చే వారం మరోసారి సంబంధిత శాఖ అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు.మాత శిశు కేంద్రంలో కావాల్సిన ఎక్యూప్ మెంట్ కొరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని అన్నారు.సిబ్బంది సమయపాలన పాటించాలని,నిత్యం హాస్పిటల్ లో రోగులకు డాక్టర్లు అందుబాటులో ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకటరమణ, సిఎస్ఆర్ఎంఓ జనార్దన్ రెడ్డి, డాక్టర్స్,డిడబ్ల్యూఓ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



# డైమండ్ జువెల్లర్స్ లో ఎస్ డబ్ల్యూఏ డైమండ్ రింగ్ ప్రదర్శన

**ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18(ప్రజాజ్యోతి):**

సూర్యాపేట పట్టణంలోని డైమండ్ జువెల్లర్స్ నందు గిన్నిస్ రికార్డు కలిగిన 24679 డైమండ్స్ తో కూడిన ఎస్ డబ్ల్యూఏ డైమండ్ రింగ్ ప్రదర్శనను సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సూర్యాపేట పట్టణ ప్రజలకు అందుబాటు ధరలో బంగారు ఆభరణాలు విక్రయించి వినియోగదారుల మన్ననలు పొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫి వుల్లా,కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి,జ్యోతి కరుణాకర్,నాగులపాటి వాసు,బైరబోయిన శ్రీనివాస్, ఫరూక్,బండారు పద్మ,షోరూం నిర్వాహకులు తెడ్ల పురుషోత్తం,పొలిశెట్టి శ్రీనివాస్,రాచకొండ శ్రీనివాస్,సిటి యూనియన్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్ తదితరులు



పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ రామలింగేశ్వర స్వామి రథోత్సవం

**నాంపల్లి,ఫిబ్రవరి( ప్రజాజ్యోతి):**

మండల పరిధిలోని పెద్దాపురం గ్రామ సమీపంలో గుట్టపై వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం బంతిపూలు, మల్లెపూలతో ముస్తాబు చేసిన రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రథం లాగారు. అంతకు ముందు పూజారుల వేద మంత్రోచ్ఛారణలతో మహా యజ్ఞాలు, పూజలు చేశారు. భక్తులు స్వామివారికి కట్న కానుకలు సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. ఈ బ్రహ్మోత్సవాలలో రాందాస్ తండా సర్పంచ్ మెగావత్ చిట్టి శ్రీనివాస్ నాయక్ ఉత్సవాలు వైభవంగా నిర్వహించుటకు రెండు రోజులు డీజే సహకారం అందించారు.అలాగే మండల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు పాల్గొని తనవంతుగా ఆలయ అభివృద్ధికి రూ.20వేలు విరాళం అందజేశారు. గ్రామ సర్పంచ్ పల్లె వెంకటేష్ గౌడ్, ఉప సర్పంచులు రాంబాబు, వార్డు సభ్యులు, భక్తులు, పాల్గొన్నారు. నాంపల్లి ఎస్ఐ లింగారెడ్డి పోలీసులు పటిష్ట బందోబస్తు నడుమ బ్రహ్మోత్సవాలు నిర్వహించారు.



# రానున్న రెండేళ్లలో నల్గొండ పట్టణాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతాం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

## శానిటేషన్, తాగునీటికి అత్యంత ప్రాధన్యత

**నల్లగొండ ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి )**

రానున్న రెండేళ్లలో నల్గొండ పట్టణాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 38వ డివిజన్, 41 వ డివిజన్ లలో సుమారు కోటి 30 లక్షల రూపాయల వ్యయంతో అభివృద్ధి చేయనున్న పార్కుల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశాలలో మంత్రి మాట్లాడుతూ.. నల్గొండ పట్టణంలోని పార్కులన్నీటిని మోడల్ పార్కులుగా తీర్చిదిద్దుతామని, రాష్ట్ర రాజధాని హైదరాబాదులో ఉన్నట్లుగా అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శానిటేషన్, తాగునీటికి అత్యంత ప్రాధన్యత ఇవ్వడం తీసుకుంటామన్నారు. ప్రభుత్వ విప్,శాసన సభ్యులు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో పార్కుల అభివృద్ధికి పెద్ద ఎత్తున చర్యలు చేపట్టడం అభినందనీయమని అన్నారు. పార్కుల్లో ప్రజలకు ఉపయోగపడే విధంగా ఆహ్లాదంతో పాటు, వాకింగ్ ట్రాక్లు ఏర్పాటు చేయడం సంతోషమని, దీనిని ఆదర్శంగా తీసుకొని ఇతర మున్సిపాలిటీలో సైతం అభివృద్ధి కార్యక్రమాలను చేయాలని ,అలాగే నల్గొండలో తాగునీరు, శానిటేషన్ ,డ్రైనేజీ, సిసి రోడ్ల నిర్మాణం బాగున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ మాట్లాడుతూ.. పట్టణవాసులు సేదదీరేందుకు పార్కులు ఉపయోగపడతాయని, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి ఆదేశాల మేరకు పట్టణంలోని అన్ని పార్కులు అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు పార్కుల నిర్వహణలో భాగస్వాములు కావాలని, బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాల అంతర్జాతీయ ప్రమాణాలతో కూడుకొని ఉందని, నాణ్యమైన విద్య ,అహ్లాదకరమైన వాతావరణంలో అందించడంలో ప్రజలు సహకరించాలని కోరారు. మున్సిపల్ కార్పొరేషన్ లో శానిటేషన్ హై జీన్ ముఖ్యమని, అందువలన ప్రజలు బయట ఎక్కడపడితే



జరుగుతుందని,పట్టణానికి 24 గంటలు మంచినీటి సరఫరా ఉండేలా లతీఫ్ షాబ్ గుట్ట వద్ద ఇదివరకే తాగునీటి సరఫరాకు శంకుస్థాపన చేయడం జరిగిందని , శానిటేషన్ విషయమైఇక పై పట్టణంలో ఆకస్మిఖ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, మేయర్, డిప్యూటీ మేయర్ తో సహా కార్పొరేటర్లు కూడా ఈ విషయంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. లో వోల్టేజ్ సమస్యను తొలగించేందుకు పట్టణం చుట్టూ సబ్స్టేషన్ల నిర్మాణంతో పాటు, లైన్ల షిఫ్టింగు వంటివి చేపట్టామని ,900 కోట్ల రూపాయలతో ఔటర్ రింగ్ రోడ్డు పనులు జరుగుతున్నాయని, అంగన్వాడీ కేంద్రాలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామని, బొట్టుగూడ మాదిరిగానే మరికొన్ని పాఠశాలలను అభివృద్ధి చేస్తామని, 20 కోట్ల రూపాయలతో చేపట్టిన న్యాక్ భవనం నిర్మాణంలో ఉందని, 84 కోట్ల రూపాయలతో అడ్వాన్స్ ట్రైనింగ్ కేంద్రాన్ని పూర్తి చేయడం జరిగిందని, ఎస్ఎల్ బిసీ సొరంగం లైనింగ్ పనులు నిన్నటి నుండి ప్రారంభమయ్యాయని, బ్రాహ్మణ వెల్లేముల ద్వారా సాగునీటిని అందిస్తున్నామని, లతీఫ్ షాబ్ గుట్ట ,బ్రహ్మంగారి గుట్టకు ఘాట్రోడ్ల నిర్మాణం ,ఔటర్ రింగ్ రోడ్డు, 8 సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని, పట్టణాన్ని రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేస్తామని, రాబోయే రెండు సంవత్సరాలలో స్మార్ట్ సిటీ ఎలా ఉంటుందో చూపిస్తామని తెలిపారు. అంతేకాక పారిశ్రామికంగా నల్గొండ ను అభివృద్ధి చేసి పారిశ్రామిక హబ్ గా తీర్చిదిద్దామని, అన్ని కాలనీలలో పార్కులు, రోడ్లు, డ్రైనేజీ అన్ని వసతులతో అభివృద్ధి చేస్తామని, సమస్యలను ప్రజలు సమస్యలను మేయర్ లేదా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఇకపై నల్గొండ పట్టణం ప్రశాంతతకు మారుపేరుగా ఉండేలా రౌడీయిజం, గంజాయిజల పై ఉక్కు పాదం మోపుతామని , పేదవాడి అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని, పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు అక్కడ చెత్త వేయవద్దని ,వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, నల్గొండలో ఉష్ణోగ్రతల ను దృష్టిలో ఉంచుకుని ఎండ వేడిని తగ్గించేందుకు పచ్చదనాన్ని పెంపొందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, నల్గొండను రాష్ట్రంలోనే ఉన్నత కార్పొరేషన్ గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. పట్టణంలో పార్కుల్లో అహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడమే కాకుండా, ప్లేగ్రౌండ్ ఆట వస్తువులు, సుందరీ కరణ, పార్కులకు వచ్చిన వారు సేద తీరేందుకు అన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని, చెత్త రహిత కార్పొరేషన్ గా నల్గొండ ను అభివృద్ధి చేయాలన్నదే మంత్రి ఉద్దేశమని, దీనికి అందరూ సహకరించాలని కోరారు. డిప్యూటీ మేయర్ అశ్రఫ్ అలీ మహమ్మద్,కార్పొరేటర్లు వేదశ్రీ, సాయి ,కేసాని వేణుగోపాల్ రెడ్డి తదితరులు మాట్లాడారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శరత్చంద్ర ,మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,తహసిల్దార్ పరశు రాం,తదితరులు ఉన్నారు.



# కేంద్రీయ విద్యాలయ నిర్మాణం కొరకు స్థలం పరిశీలన

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18(ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేయనున్న కేంద్రీయ



విద్యాలయానికి కావలసిన స్థలం సేకరణ కొరకు సూర్యాపేట మున్సిపల్ పరిధిలో గల కేసారంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ స్థలాన్ని పరిశీలించారు. ఈ స్థల పరిశీలన బృందంలో కేంద్ర విద్యాలయ సంఘటన్ డిప్యూటీ కమిషనర్ సంతోష్, అసిస్టెంట్ కమిషనర్ ఇశ్రాయిల్, నల్గొండ కేంద్ర విద్యాలయం ప్రిన్సిపాల్ శ్రీనివాస్, సూర్యాపేట ఆర్డీవో వేణుమాధవ్, తహసిల్దార్ కృష్ణయ్య ఉన్నారు.

# ఎంపీ ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి

## కౌన్సిలర్ కురుమిళ్ళ ప్రమీల

**మోత్కూర్ ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీ రెండవ వార్డు ప్రజల అండదండలతో పాటు ఎంపీ, ఎమ్మెల్యే సహకారంతో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలపై వార్డు నాయకురాలు కురుమిళ్ళ ప్రమీల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రెండవ వార్డు ప్రజలు తమపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలుపుతూ, వార్డు అభివృద్ధికి అహర్నిశలు శ్రమించిన నాయకులు, కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఎంపీ, ఎమ్మెల్యే మార్గదర్శకత్వంలో వార్డులో మౌలిక వసతుల



కల్పన, రోడ్లు, కాలువలు, తాగునీటి సమస్యల పరిష్కారంలో ముందడుగు పడిందని పేర్కొన్నారు. ప్రజల సహకారం, పార్టీ నాయకత్వం ప్రోత్సాహంతో మరింత అభివృద్ధి సాధించేందుకు కట్టుబడి ఉన్నామని, రెండవ వార్డును ఆదర్శవంతమైన వార్డుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని కురుమిళ్ళ ప్రమీల స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# మత సామరస్యంతో.. రంజాన్,శ్రీరామనవమి వేడుకలు జరుపుకోవాలి..! - డిఎస్పీ రాజశేఖర్ రాజు






**మిర్యాలగూడ, ఫిబ్రవరి 18,( ప్రజాజ్యోతి ):**

మతసామరస్యం పాటిస్తూ రాబోయే రంజాన్, ఉగాది, శ్రీరామనవమి పర్వదినాలను వేడుకగా జరుపుకోవాలని మిర్యాలగూడ డి.ఎస్.పి కె.రాజశేఖర్ రాజు అన్నారు. బుధవారం పట్టణంలోని పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయంలో హిందూ, ముస్లిం మత పెద్దలు, ప్రజలతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది లాగే ఈ సంవత్సరం కూడా ప్రజలందరూ ఐకమత్యంతో, మతసామరస్యంతో పండుగలను ఆనందోత్సాహాల మధ్య శాంతియుతంగా జరుపుకోవాలని కోరారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఎవరు ప్రవర్తించినా, ఎంతటి వారైనా చట్ట ప్రకారం కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ ఎం నాగభూషణరావు, టూ టౌన్ ఎస్ఐ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# విజయంలో భాగస్వాములైన ప్రజలకు ఎంపీ, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు.. కౌన్సిలర్ గనగాని శైలజ

**మోత్కూర్ ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీ ఏడవ వార్డు ప్రజలకు కౌన్సిలర్ గనగాని శైలజ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. తనను గెలిపించి విశ్వాసం ఉంచిన ఏడవ వార్డు ప్రజలకు ఆమె కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఎన్నికల సమయంలో ముందుండి అన్ని విధాలుగా సహకరించిన ఎంపీ, ఎమ్మెల్యేలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. వారి మార్గదర్శకత్వం, ఆశీస్సులతోనే విజయం సాధ్యమైందని పేర్కొన్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చేందుకు కట్టుబడి పనిచేస్తానని, వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని గనగాని శైలజ స్పష్టం చేశారు. రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధిపై దృష్టి సారిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఆమెకు పలువురు నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.



# బీసీల చైతన్యానికి గుర్తింపు ఎమ్మెల్యే కుంభంకు కృతజ్ఞతలు

**ఫిబ్రవరి 18 ( ప్రజా జ్యోతి)**



రాష్ట్రవ్యాప్తంగా జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బీసీలు గెలుపు పతాకం ఎగురవేయడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. బీసీ సంఘాల ఉద్యమ స్ఫూర్తితో అధిక సంఖ్యలో కౌన్సిలర్లుగా విజయం సాధించడం బీసీల సామూహిక చైతన్యానికి నిదర్శనమని బీసీ సంక్షేమ సంఘం నాయకులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద బీసీ సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు కొత్త నరసింహస్వామి మాట్లాడుతూ, “రాష్ట్రంలో అత్యధిక శాతం బీసీలు కౌన్సిలర్లుగా గెలవడం సాధారణ విషయం కాదని బీసీల శక్తిని అధిష్టానం గుర్తించి రాష్ట్రంలో ఎక్కువ సంఖ్యలో చైర్మన్ పదవులను బీసీలకు కేటాయించడం చారిత్రాత్మక నిర్ణయమని వ్యాఖ్యానించారు.

భువనగిరి నియోజకవర్గంలోని భువనగిరి, పోచంపల్లి మున్సిపాలిటీల చైర్మన్ పదవులను బీసీలకు కేటాయించడం శుభపరిణామమని, ఇది సామాజిక న్యాయానికి బలమైన సందేశమని ఆయన అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ఈ సందర్భంగా బీసీ సంఘాల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

బీసీల రాజకీయ సాధికారతకు ఇది నాంది అని, భవిష్యత్తులో మరింత ప్రాధాన్యం కల్పించాలని నాయకులు కోరారు.రాబోయే ఎంపీటీసీ, జెడ్పిటిసి స్థానాలలో బీసీ లు ఆత్మ ధైర్యంతో బీసీ సంఘాల స్ఫూర్తి తో జనరల్ స్థానాలలో పోటీ చేసి గెలవాలని ఎంపిపి జెడ్పి చైర్మన్ లను కైవసం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు గొట్టిపాముల బాబు రావు, నియోజకవర్గ అధ్యక్షుడు సాబన్ కార్ వెంకటేష్, భువనగిరి మండల అధ్యక్షుడు చిన్న మల్లేష్, శివకుమార్, పుమార్ విక్రమ్, కిషన్,చెన్నోజుల నరేంద్ర చారి,వడ్ల కొండ ఉపేంద్ర చారి, బలరాం,బ్రహ్మ చారి ప్రతాప్ చారి శ్రీధరా చారి, చక్రపాణి, తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్క రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి



నూతనకల్..ఫిబ్రవరి 18(ప్రజా జ్యోతి):

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ ఆధార్ పథకం వివిధ పథకాలు లబ్ధి పొందేందుకు పట్టాదారు పాసుపుస్తకం కలిగిన ప్రతి ఒక్క రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తహసిల్దార్ శ్రీనివాసరావు ఎంపీడీవో సునీతలు కోరారు. బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో వ్యవసాయ విస్తరణ అధికారులకు గ్రామపంచాయతీ అధికారులకు నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టాదారు పాస్ పుస్తకం కలిగిన రైతులు నేటి (గురువారం) నుండి ఈనెల 28 వరకు గ్రామపంచాయతీ కార్యాలయాలు రైతు వేదికలలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారులు బుషిగంపల జానయ్య లూనావత్ సాయి ప్రసాద్ జాటోత్ భవ్య గ్రామపంచాయతీ అధికారులు హుస్సేన్ నరసింహారావు యూసఫ్ రామయ్య కవిత సురేఖ లు ఉన్నారు.

# పాఠశాలకు ప్రింటర్ అందజేత

**రాజాపేట, ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి )**

రాజాపేట మండలం పరిధిలోని రఘునాథపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు ఎలగందుల వెంకటేష్ తన తండ్రి జ్ఞాపకార్థం పాఠశాల అవసరం నిమిత్తం 20వేల విలువగల ప్రింటర్ ను బుధవారం అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖాధికారి చందా రమేష్ చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట నరసమ్మ కి అందజేసారు. ఈ సందర్భంగా ఎలగందుల వెంకటేశ్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కల్వకుంట్ల కవిత , ఉపాధ్యాయులు సోమ సత్తిరెడ్డి, జూకంటి కరుణాకర్ చింత కింది శ్రీనివాస్, కీర్తి సరిత, అంగన్వాడీ టీచర్ పాల్గొన్నారు.




# దూది వెంకటాపురం లో మహిళా భవనం శంకుస్థాపన :సర్పంచ్

**రాజాపేట, ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి )**

రాజపేట మండలం దూది వెంకటాపురంలో మహిళా సంఘం భవనం మంజూరు చేసిన ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య కు సర్పంచి నడిమింటి నరేష్ కృతజ్ఞతలు చెప్పారు. బుధవారం సర్పంచి మాట్లాడుతూ పది లక్షల రూపాయల వ్యయంతో మంజూరు చేయడం జరిగిందని, అడిగిన వెంటనే మహిళ పట్టణం మంజూరు చేసిన ఎమ్మెల్యే కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో



ఉపసర్పంచ్ ఇరుగదిండ్ల వెంకటేష్, వార్డు సభ్యులు దగ్గుల రేణుక, జలకొండ రాజమణి, . భీమాగాని మహేష్ తాదురి పరమేష్, ఎండి రేష్మ, ఏర్రోల్ల రవి, గొడిషెల కవిత, భిమాగాని విగ్నేష్,వస్పరి మల్లేష్, పంచాయతీ కార్యదర్శి ఎం.గాంధీ నాయక్ ఉగ్రామ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులున్నారు.

# ఇటీవల మరణించిన గురుకు శివ కుటుంబానికి మిత్రులు ఆర్థిక సాయం



రామన్నపేట ఫిబ్రవరి 18( ప్రజా జ్యోతి)

అనారోగ్యంతో అకాల మరణం పొందిన చిరకాల స్నేహితుని కుటుంబానికి అండగా మేమున్నామంటూ ముందుకువచ్చి మిత్రులు సరైన నిర్వచనాన్ని అందించారు. రామన్నపేట మండల కేంద్రానికి చెందిన గురుకు శివప్రసాద్ ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న రామన్నపేట ప్రభుత్వ పాఠశాల 2006-07 పదవ తరగతి బ్యాచ్ మిత్రులు తమవంతుగా మిత్రుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించారు. రూ.22,000 సేకరించిన నగదును బుధవారం మృతుని దశదినకర్మ రోజు కుటుంబ సభ్యులకు అందజేశారు.

# బీర్ల ఫౌండేషన్ తరపున బియ్యం. నూనె సాయం




రాజాపేట ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి )

బూరుగుపల్లి గ్రామానికి చెందిన చిట్యాల నర్సిములు మరణించగా బుధవారం కుటుంబానికి 50 కిలోల బియ్యం, ఒక నూనె క్యాన్ ను బీర్ల ఫౌండేషన్ తరపున అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నారెడ్డి యాకుబ్ రెడ్డి, జుకంటి వెంకటేష్, మాడిశెట్టి శ్రీనివాస్, ఇప్పల రమేష్, ధర్మ భాస్కర్ రెడ్డి, సుంకరి రాజ్ కుమార్, గజం కర్ణాకర్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని మహిళ ఆత్మహత్య

నాంపల్లి,ఫిబ్రవరి,18(ప్రజాజ్యోతి): మండలంలోని నేరెళ్లపల్లి గ్రామానికి చెందిన గోదాసు ధనలక్ష్మి (21) అనే మహిళ బుధవారం అనుమానాస్పద స్థితిలో మరుగుదొడ్డిలో ఉరివేసుకొని మరణించడం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... అదే గ్రామానికి చెందిన గోదాసు రవితో ధనలక్ష్మి గత ఎనిమిది నెలల క్రితం వివాహం జరిగినట్లు తెలిసింది.



సాయంత్రం బాత్రూం వెళ్లి ఎంతసేపటికి బయటకు రాకపోవడంతో అనుమానంతో డోర్ పగలగొట్టగా ఉరి వేసుకొని మృతి చెందినట్లు తెలిపారు. పోలీసులు సంఘటన స్థలం చేరుకుని పరిశీలించారు .ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతికి గల పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉన్నది.

# రాష్ట్ర స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

## రాష్ట్రం లోని 33 జిల్లాల నుండి కోకో క్రీడాకారులు పాల్గొనన్నుందున అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



నల్గొండ ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి ప్రతినిధి):



ఈనెల 20 నుండి 23 వరకు నల్గొండలోని మేకల అభినవ్ స్టేడియంలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి సీఎం కప్ సెకండ్ ఎడిషన్ కో కో బాలురు, బాలికల క్రీడా పోటీలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన తన ఛాంబర్ లో నిర్వహించిన సమన్వయ సమావేశంలో మాట్లాడుతూ కో కో క్రీడా పోటీలలో రాష్ట్రం లోని 33 జిల్లాల నుండి కోకో క్రీడాకారులు పాల్గొనన్నుందున అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని చెప్పారు.క్రీడాకారులకు వసతి, భోజనం, తాగునీరు, వైద్య సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. స్టేడియం ప్రాంగణంలో పరిశుభ్రత, లైటింగ్, తాత్కాలిక గ్యాలరీలు, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, అంబులెన్స్ సేవలు సిద్ధంగా ఉంచాలని, క్రీడా మైదానాన్ని సదుపాయాలు, ప్రమాణాల ప్రకారం సిద్ధం చేయాలని, ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని చెప్పారు. అలాగే వివిధ శాఖల మధ్య సమన్వయం ఉండాలని, ప్రతి విభాగం తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. జిల్లా ప్రతిష్టకు తగిన విధంగా సీఎం కప్ కో కో క్రీడా పోటీలు విజయవంతంగా నిర్వహించేందుకు అందరూ కృషి చేయాలని కలెక్టర్ కోరారు. సమావేశంలో ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, డిఇఓ బిక్షపతి, జిల్లా క్రీడల అధికారి అక్బర్ అలీ, జడ్పీ సీఈవో శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

# కలెక్టర్ ను కలిసిన నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి



నల్గొండ ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి ప్రతినిధి): నల్గొండ నగర పాలక సంస్థ నూతన మేయర్‌గా బాధ్యతలు స్వీకరించిన మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ఆశ్రఫ్ అలీ మహమ్మద్ లు బుధవారం జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ను జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలా అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మేయర్ డిప్యూటీ మేయర్ లకు శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, మాజీ జడ్పిటిసి, గుమ్మల మోహన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు కి సన్మాన కార్యక్రమం

చండూరు ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి)

నల్గొండ జిల్లా చండూరు మున్సిపల్ నూతన చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, చండూరు మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు, మాజీ కౌన్సిలర్ కోడి వెంకన్న కు పాత్రికేయ మిత్రులు అబ్బరబోయిన రవి, మొగుదాల శేఖర్,కల్లెట్ల శంకర్ సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.




## బాధిత కుటుంబానికి పంచాయతీ అండ

- పాలకవర్గం తరపున రూ.20 వేల ఆర్థిక సహాయం

చౌటుప్పల్, ఫిబ్రవరి 18: దేవలమ్మ నాగారం గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ సిబ్బంది నీటి సరఫరాదారుడు పెండ్యాల రాములు భార్య యాదమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. దశదిన కర్మ సందర్భంగా సర్పంచ్ సురుగు గౌరీ శ్రీనివాస్ గౌడ్ పాలకవర్గ సభ్యులతో కలిసి మృతురాలి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పాలకవర్గ సభ్యుల తరపున రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సూర్కంటి అనుఫ్ రెడ్డి, సభ్యులు పాక రాము తదితరులు పాల్గొన్నారు.



# చెరువుగట్టు దేవస్థానం అసిస్టెంట్ పిఆర్వోగా ఇంద్రసేనారెడ్డి

నార్కట్ పల్లి, ఫిబ్రవరి 18 ( ప్రజా జ్యోతి ): సుప్రసిద్ధ క్షేత్రం శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో స్వామివారి దర్శనము వచ్చు భక్తులకు విఐపి లకు, ఇతర దర్శనమునకు వచ్చు



భక్తులకు ఏర్పాట్ల కొరకు ఎన్.ఇంద్రసేనారెడ్డి సీనియర్ అసిస్టెంట్ ను పి ఆర్ ఓ గా నియమిస్తూ బాధ్యతలు కేటాయించారు. విఐపి భక్తులు, ఇతర భక్తుల నిమిత్తం వచ్చే భక్తులు తప్పనిసరిగా పిఆర్ఓ ద్వారానే స్వామివారి దర్శనం చేసుకోవాలని సూచించారు.

## యూరియా ఆన్లైన్ విధానం ఎత్తివేయాలని ,రైతులను ఆదుకోవాలని,శెట్టిపాలెం కోఆపరేటివ్ బ్యాంకు ని ముట్టడించిన బిజెపి నాయకులు

వేములపల్లి ఫిబ్రవరి 18( ప్రజా జ్యోతి):-

బుధవారం వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామంలో యూరియా ఆన్లైన్ విధానాన్ని తీసివేయాలని, రైతాంగాన్ని ఆదుకోవాలని భారతీయ జనతా పార్టీ శ్రేణులు మరియు గ్రామ రైతులు పెద్ద ఎత్తున శెట్టిపాలెం గ్రామ కో-ఆపరేటివ్ బ్యాంక్ ను ముట్టడి చేశారు మరియు యూరియా పంపిణీ అడ్డుకున్నారు. పోలీసులు బిజెపి శ్రేణులతో వాగ్వాదం జరగడంతో రైతులు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పెదమాం భరత్ మాట్లాడుతూ యూరియా ఆన్లైన్ విధానం వల్ల రైతులు గోసపడుతున్నారని,, బుకింగ్ సమయం లో రెండు మూడు నిమిషాల్లోనే యూరియా పూర్తిగా అయిపోతుందని, అన్ని గ్రామాలకు సంబంధించిన కో-ఆపరేటివ్ బ్యాంకులలో ఆ గ్రామానికి సంబంధించిన రైతులకు యూరియా అందించాలని పక్క ఊరి రైతులకు ఇవ్వడం వల్ల ఇక్కడి గ్రామ రైతులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆన్లైన్ విధానం వల్ల పాస్ పుస్తకాలు పట్టుకొని రైతులు రోడ్ల వెంట తిరుగుతున్నారని ఆన్లైన్ విధానం తెలియని రైతులు ఒక్క దశలోనూ యూరియా అందలేదని వరి పొలాలకు ఇప్పుడు యూరియా అత్యవసరమని యూరియా అందకపోతే రైతులు తీవ్ర నష్టపోతారని నిరక్షరాశు లయిన రైతులు,మహిళా రైతులు,ఆన్లైన్ విధానం వల్ల తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారని, శెట్టిపాలెం గ్రామానికి సంబంధించిన రైతాంగానికి యూరియా దొరకడం లేదు అని ప్రతిరోజు టన్నుల కొద్దీ యూరియా వస్తున్న యూరియా కొరత గ్రామంలో తీవ్రంగా ఉంది, కోపరేట్ సొసైటీ ఉన్నప్పటికీ యూరియా దొరకపోవడం బాధాకరమని తక్షణమే ప్రత్యేకంగా శెట్టిపాలెం గ్రామ రైతులకు యూరియా తీసుకురావాలని ఏఐవో కిషన్ నాయక్ వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమం కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జవ్వాజి సత్యనారాయణ యాదవ్, బీజేపీ జిల్లా నాయకులు బోల్లేదు లవయ్య,బీజేపీ గ్రామ వార్డు సభ్యులు పెదమాం ప్రసాద్, ఇరుగుదిండ్ల జ్యోతి నవీన్, బిజెపి నాయకులు ఇరుగుదిండ్ల నరేష్, పేరం విలేకర్, కోల చంద్రయ్య, ఆలకుంట్ల మధు, ఈట మహేష్,జగినాల రమేష్ దుండిగల రేణుక, బోగారి సైదులు, పాలడుగు శంకర్, సతీష్, శీను, మహేష్, రామకృష్ణ, ప్రశాంత్, నాగరాజ్ పాల్గొన్నారు.



# కుమ్మర సంఘం ఆధ్వర్యంలో బొడ్డుపల్లి లక్ష్మీ శ్రీనివాస్ కు సన్మానం

చిట్యాల ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి ప్రతినిధి);

ఇటీవల కాలంలో జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో భాగంగా నల్లగొండ 40 వ డివిజన్ కార్పొరేటర్ గా విజయం సాధించి ఎన్నికైన బొడ్డుపల్లి లక్ష్మీ శ్రీనివాస్ ను తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం (టి ఆర్ కె ఎస్) రాష్ట్ర కోశాధికారి ఆమంచి రాజలింగం, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం నల్గొండ వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ బొడ్డుపల్లి లక్ష్మీ శ్రీనివాస్ కు శుభాకాంక్షలు తెలియజేసి రాష్ట్రంలో కుమ్మరులు రాజకీయంగా బలపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ గంగాధరి వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి రమేష్, చిట్టిమల్ల దశరథ, నిదానంపాటి వెంకటస్వామి, భక్తుల కృష్ణయ్య, కంభంపాటి సతీష్, ఆమంచి వెంకటేశ్వర్లు, ఆమంచి శ్రీనివాస్, ఆమంచి శరత్, ఆరూరి బాలనర్సయ్య, చిట్టిమల్ల ఆంజనేయులు, నీలకంఠం శేఖర్,



నిమ్మనగోటి శ్యాం ప్రసాద్, వెలిజాల వెంకన్న, నిమ్మనగోటి సత్తయ్య, మట్టి శక్తి బిక్షం, నిమ్మనగోటి వెంకన్న, కంభంపాటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాన్ని అభివృద్ధి పరచడమే లక్ష్యంగా పాలకవర్గం పనిచేస్తుంది

నాంపల్లి,ఫిబ్రవరి,18 (ప్రజా జ్యోతి):గ్రామాన్ని అభివృద్ధి పరచడమే లక్ష్యంగా పాలకవర్గం పనిచేస్తుందని నాంపల్లి పట్టణ సర్పంచ్ నక్క చంద్రశేఖర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా పలువురు గ్రామంలోని సమస్యలను గ్రామసభ సమావేశంలో వ్యక్తపరచి వాటి పరిష్కారం మార్గాలను గ్రామసభలో తెలిపారు. పారిశుద్ధ్య పనులు చెత్త సేకరణ, నీటి ఎద్దడి, మురికి కాలువలు, వీధిలైట్లు, పరిశుభ్రత పై చర్చించారు. అంగన్వాడి ఉపాధ్యాయులు, మహిళా సంఘాలు, గ్రామ ప్రజలు పలువురు పాల్గొని పలు విషయాలను గ్రామసభలో వెల్లడించారు. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ వేసవికాలం సమీపిస్తున్నందున గ్రామంలో



నీటి ఎద్దడి రాకుండా తగు చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామంలో ప్రజలకు మౌలిక వసతులు సమకూర్చడానికి ప్రజలు సహకరించాలని, గ్రామాభివృద్ధికి తోడ్పాటు కావాలని కోరారు. పారిశుద్ధ్య పనులు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి బుర్రి శ్రీను, గ్రామ ఉపసర్పంచ్ పానగంటి నిర్మల వెంకటయ్య, వార్డు సభ్యులు, అంగన్వాడి టీచర్స్, మహిళా సంఘాలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిలర్ ఉదయభాను కు ఘన సన్మానం

హుజూర్ నగర్ ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి)

హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదో వార్డు కౌన్సిలర్ గా గెలుపొందిన కోలా ఉదయభాను బుధవారం ఏఎస్పి సుంకి సురేందర్ రెడ్డి, చిట్యాల అమర్నాథ్ రెడ్డిలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉపేందర్ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పాకిస్థాన్‌తో మ్యాచ్‌లు ఆడటంపై సంజయ్ రౌత్ కీలక వ్యాఖ్యలు

**పాకిస్థాన్‌తో మ్యాచ్‌లు ఆడాల్సిన అవసరం లేదన్న సంజయ్ రౌత్**

**కేంద్ర ప్రభుత్వ దాదాగిరీ వల్లే ఆటగాళ్లు షేక్‌హ్యాండ్ ఇవ్వకపోవడం లేదని వ్యాఖ్య**

**ఇండియా-పాక్ మ్యాచ్‌ల వల్ల బెట్టింగుల్లో వేల కోట్లు ఆర్జిస్తున్నారన్న రౌత్**

**ఆ డబ్బుల్లో సగం దావూద్, మసూద్ అజార్ వంటి ఉగ్రవాదులకు చేరుతోందని వ్యాఖ్య**

ఇండియా-పాకిస్థాన్ మధ్య మ్యాచ్ జరిగే సమయంలో ఇరు జట్ల ఆటగాళ్లు పరస్పరం కరచాలనం చేసుకోకపోవడం పట్ల శివసేన ఎంపీ సంజయ్ రౌత్ సంచలన వ్యాఖ్యలు చేశారు. "పాకిస్థాన్‌తో మ్యాచ్‌లు ఆడాల్సిన అవసరమే లేదు. ఒకవేళ ఆడాలంటే క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలి. షేక్‌హ్యాండ్ ఇవ్వకపోతే బీజేపీ, కేంద్ర ప్రభుత్వం ఆటగాళ్లపై దాదాగిరీ చేస్తున్నట్లే అవుతుంది. అసలు మీరెందుకు ఆడుతున్నారు? పాకిస్థాన్‌తో ఆడటం పూర్తిగా ఆపేస్తే ఏమవుతుంది?" అని రౌత్ ప్రశ్నించారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత ఇరు జట్ల ఆటగాళ్లు ఐసీసీ టోర్నీల్లో తలపడిన సమయంలో భారత ఆటగాళ్లు కరచాలనం చేసుకోవడానికి నిరాకరిస్తున్నారని... ఇది బీజేపీ, కేంద్ర ప్రభుత్వం దాదాగిరీ వల్లే జరుగు తోందని ఆయన ఆరోపించారు. ఆసియా కప్‌లోనూ, గత ఆదివారం టీ20 వరల్డ్ కప్‌లోనూ ఇదే సీన్ రిపీట్ అయిందని చెప్పారు.